ఆధార్ నమోదుకు అష్టకష్టాలు

- అర్వపల్లిలో గతంలో ఉన్న ఆధార్ సెంటర్ తొలగించడంతో ఇబ్బందులు
- సేవలను పునరుద్ధరించాలని మండల, జిల్లా అధికారులకు వినియోగదారుల వినతి



గతంలో ఆధార్ కేంద్రం నడిచిన అర్వపల్లిలోని మీసేవా కేంద్రం

అర్వపల్లి : ఆధార్ సేవల కోసం ప్రజలు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. చిన్నా, పెద్దా తేడాలేకుండా ప్రతి పనికి ఆధార్ ఉండాలనే నిబంధనల వల్ల ఆధార్ నమోదుకు ప్రాముఖ్యత పెరిగిపోయింది. బ్యాంక్ పనులు, పాన్ కార్డులు, రేషన్ కార్డుల కోసం.. ఇలా దేనికైనా ఆధార్ తప్పనిసరిగా అవసరం అవుతోంది. కానీ ఆధార్ కేంద్రం అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సూర్యాపేట-జనగామ, నకిరేకల్-తానంచర్ల రెండు జాతీయ రహదారులకు ప్రధాన కూడలైన అర్వపల్లి గ్రామం.. వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతోంది. గతంలో ఇక్కడ ఆధార్ కేంద్రం ఉండేది. అయితే అకారణంగా ఈ కేంద్రాన్ని మూసివేయడంతో మండల ప్రజలు సూర్యాపేట జిల్లా కేంద్రానికి వెళ్తూ ఇబ్బందులు పడుతున్నారు.

ఆధార్ సేవలను పునరుద్ధరించాలని వినతి..

అర్వపల్లిలో ఆధార్ కేంద్రం సేవలను పునరుద్ధరించాలని కోరుతూ కొంతకాలంగా ప్రజలు అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. ఆధార్ సేవల కోసం సూర్యాపేటకు వెళ్లాలంటే ఎన్నో వ్యయ ప్రయాసాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ సేవలను పునరుద్ధరించాలని ఇటీవల స్థానిక తహసీల్దార్‌తోపాటు జిల్లా అధికారులకు వినతిపత్రాలు కూడా సమర్పించారు. ప్రతిపనికి ఆధార్ అవసరం ఏర్పడుతున్నందున సూర్యాపేటకు లేదా తుంగతుర్తి ప్రాంతాలకు వెళ్తూ అక్కడికి రోజులతరబడి తిరగాల్సి వస్తోందని చెబుతున్నారు. ఇప్పటికైనా అర్వపల్లిలో ఆధార్ సేవలను పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సూర్యాపేటకు నాలుగైదు సార్లు తిరిగాను



అర్వపల్లిలో ఆధార్ సెంటర్ లేక సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆధార్ కేంద్రానికి ఇటీవల నాలుగైదు సార్లు తిరిగాను. ఆధార్ కార్డులో పేరు, అడ్రస్ తప్పుగా ఉండటంతో సరిచేయించుకోవడం, సెల్ నంబర్ లింక్‌చేయించడం కోసం పలుమార్లు తిరగ్గా రూ.1500 వరకు ఖర్చు అయింది. ఈ చిన్న పనుల కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకు లోనయ్యాను.

- షేక్ నజీర్, అర్వపల్లి

అధికారులకు వినతిపత్రాలు ఇచ్చాం



అర్వపల్లిలో ఆధార్ సేవల పునరుద్ధరణ కోసం తహసీల్దార్ నుంచి జిల్లా అధికారుల వరకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చాము. ఆధార్ సేవలను కొనసాగించాలని స్థానికులతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కూడా చేపట్టాము. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అర్వపల్లిలో ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించాలి.

- ఈదురు వీరపాపయ్య, అర్వపల్లి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా



అర్వపల్లిలో ఆధార్ సెంటర్ లేని విషయమై తనకు ప్రజలు వినతుల ద్వారా తెలియజేయగా విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను. అయితే ఇక్కడ ఆధార్ కేంద్రం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చింది. ఎన్నికలు అయిపోయాక మరోసారి ఈ విషయాన్ని పై అధికారులకు తెలియజేస్తాను.

- జక్కర్తి శ్రీనివాసులు, తహసీల్దార్

మేడే వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



మాట్లాడుతున్న నిమ్మల ప్రభాకర్

దురాజ్‌పల్లి : కార్మికవర్గాన్ని మత పరంగా విభజించే బీజేపీ ప్రభుత్వ విద్వేష విధానాలను ఓడించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కామళ్ల నవీన్, గంట నాగయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మేడే వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో దేశ ప్రజల సహజ సంపదను, వనరులను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసిందన్నారు. జాతీయవాదం పేరుతో దేశంలోని 45 కోట్ల మంది సంఘటిత, అసంఘటిత కార్మికుల జీవితాలను బీజేపీ ప్రభుత్వం సంక్షోభంలో నెట్టిందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను మార్చి గందరగోళపరిచిందని అన్నారు. 2024లో మళ్లీ మూడో దఫా ఎన్నికల్లో గెలవడానికి బీజేపీ కుట్రలు, కుయుక్తులకు పాల్పడుతోందని.. దీనిని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కామల్ల శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి వి.నరసింహారావు, నాయకులు సామ నర్సిరెడ్డి, వీరయ్య, ఉమేష్, నగేష్, వెంకన్న, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మేడే వేడుకలను జయప్రదం చేయాలి

మేడేను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ కోరారు. సోమవారం ధర్మభిక్షం భవనంలో దంతాల రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాల్లో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా విభజించారని తెలిపారు. 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేశారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి భూమి నుంచి రైతును వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. భవిష్యత్తులో రైతుని మ్యూజియంలో చూసే పరిస్థితి రాబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చామల అశోక్ కుమార్, దీకొండ శ్రీనివాస్, వాడపల్లి వెంకన్న పాల్గొన్నారు.

క్లుప్తంగా

పోలీసుల కవాతు


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

తిరుమలగిరి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రఘువీర్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని ప్రజలను కోరారు. ఆయన వెంట ఎస్‌ఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఆవు, ఎద్దు మృతి

అర్వపల్లి : వేర్వేరు ప్రమాదాల్లో ఆవు, ఎద్దులు మృతిచెందాయి. జాజిరెడ్డిగూడెం మండలం నాన్యతండాలో సోమవారం గుగులోతు మల్లయ్య అనే రైతుకు చెందిన ఆవు గ్రామ శివారులోని పొలాల్లో మేతకు వెళ్లి మేస్తుండగా ఒక్కసారిగా సమీపంలోని విద్యుత్ ఎల్‌టీ లైను వైరు తెగి ఆవుపై పడింది. దీంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఆవు సుమారు రూ.60 వేల విలువ చేస్తుందని బాధిత రైతు తెలిపారు. విద్యుత్ శాఖ నుంచి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. అలాగే తిమ్మాపురం గ్రామంలో కందుకూరి సోమయ్య అనే రైతు ఎద్దు మేతకోసం పొలాల వద్దకు వెళ్లి మేస్తూ సమీపంలోని తోట చుట్టూ వేసిన ముళ్ల తీగ (ఫెన్సింగ్) లోకి వెళ్లి అందులో ఇరుక్కుపోయి చనిపోయింది. ఈ ఎద్దు సుమారు రూ.40 వేల విలువ చేస్తుందని బాధిత రైతు సోమయ్య విలపిస్తూ చెప్పారు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మృతురాలికి నివాళి

సూర్యాపేట : సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల గ్రామానికి చెందిన శివరాత్రి ముత్యాలు మృతి చెందింది. దీంతో ఆమె మృతదేహాన్ని సోమవారం 30వ వార్డు కౌన్సిలర్ పల్స మహాలక్ష్మి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పల్స మల్సూర్‌గౌడ్‌లు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఆలయానికి వెండి కిరీటం బహూకరణ


ఆలయ కమిటీ సభ్యులకు వెండి కిరీటం అందజేస్తున్న దాతలు

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని పొట్లపహాడ్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠ మహేశ్వర ఆలయానికి మామిడి రామనర్సయ్య-ధనలక్ష్మి దంపతులు సోమవారం రూ.25వేల విలువ చేసే వెండి కిరీటం బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జానయ్య, ఎంపీటీసీ సైదమ్మ, సీతారాములు, మాజీ సర్పంచ్ పిచ్చయ్య, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపు యజమానిపై కేసు నమోదు

సూర్యాపేట : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట పట్టణ పోలీసులు పలు బెల్టుషాపులపై సోమవారం దాడులు నిర్వహించారు. సీతారాంపురంలోని వేముల కుమార్ బెల్టుషాపులో రూ. 84వేల విలువైన మద్యంను సీజ్ చేసి, బెల్టు షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రాజశేఖర్ తెలిపారు. ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చలివేంద్రం ప్రారంభం

అర్వపల్లి : వేసవిలో చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీరుస్తాయని డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానంద చారి అన్నారు. సూర్యానాయక్‌తండాకు చెందిన అమ్మ ఒడి చిరునవ్వు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేస్తమా యూత్ వారి సహకారంతో అర్వపల్లిలో సోమవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ ఫౌండేషన్ వారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు వి. బన్ని, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల రాంబాబు, బింగి శ్రీకాంత్, ఫౌండేషన్ అధ్యక్షుడు సాయి బాలాజీ, సైదులు, నాగులు, లింగస్వామి, రాజ్‌కుమార్, సంతోష్, వెంకటేష్, సుమన్, పవన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


అర్వపల్లిలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు యోగానంద చారి

మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్


43వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లింగయ్యయాదవ్, నాయకులు


బి.చందుపట్లలో ప్రచారం చేస్తున్న నాయకులు

సూర్యాపేట : అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. సోమవారం నల్లగొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని 43వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, నాయకులు బత్తుల ఝాన్సీ, రమేష్, సుంకరి రమేష్, భరత్, మడిపెల్లి విక్రమ్, కొండపల్లి సాగర్‌రెడ్డి, బండారు రాజా, సయ్యద్ సలీం, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, రంగినేని ఉపేందర్ రావు, బొలిశెట్టి మధు, సల్మా, కరుణశ్రీ, మహేశ్వరి, మీనయ్య, బత్తుల వెంకటయ్య, నామ వేణు పాల్గొన్నారు.

చివ్వెంల : బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని బి.చందుపట్ల, మొగ్గయ్యగూడెం, బీమ్లా తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భుక్యా సంజీవ్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు, గోవిందరెడ్డి, హనుమంతరావు, నాగు నాయక్, చాంప్లా నాయక్, అనిల్ నాయక్, ఉట్కూరి సైదులు, రావిచెట్టు సత్యం, వీరస్వామి, సురేష్, చంటి పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : నల్లగొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూడి నర్సింహారావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మిద్దనపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మర్ల చంద్రారెడ్డి, నాయకులు బత్తుల ప్రసాద్, మిర్యాల వెంకట్‌రెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, నేరేళ్ల వెంకన్న, బద్దం వెంకట్ రెడ్డి, పరశురాం పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ రామచందర్‌నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం, మహ్మదాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాలుగు నెలలకే ప్రజలకు విరక్తి పుట్టిందని ఆరోపించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, జూలకంటి వెంకట్‌రెడ్డి, తూముల ఇంద్రసేనారావు, పాదిల నాగార్జున, షరీపుద్దీన్, మిర్యాల వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి రాజేష్, మాధవరావు, చెరువు సత్యం, పేర్ల లింగయ్య, ధనియాకుల సత్యనారాయణ, సందీప్, సతీష్ పాల్గొన్నారు.


ఆత్మకూర్ (ఎస్) : మిద్దనపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


పెన్‌పహాడ్ : సింగారెడ్డిపాలెంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి


నాగారం : పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిషోర్


గంగదేవమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నాగారం : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగారంబంగ్లా గ్రామంలో యాదవుల ఆరాధ్యదైవమైన గంగదేవమ్మ విగ్రహ ప్రతిష్ఠ, గంగదేవమ్మ మహోత్సవానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌తో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. గ్రామదేవతల ప్రతిష్ఠతో గ్రామాలకు మేలు జరుగుతుందని, గ్రామ దేవతలు గ్రామాలకు రక్షణగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, బీఆర్ఎస్ నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, దోమల బాలమల్లు, కన్నెబోయిన మల్లేష్, దోమల వెంకన్న, ఈరేటి అంజయ్య, యాదగిరి, యాదవులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దైవభక్తి అలవర్చుకోవాలి

ప్రతి ఒక్కరూ దైవ భక్తిని అలవర్చుకోవాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగారంబంగ్లా గ్రామంలో యాదవుల ఆరాధ్యదైవమైన గంగదేవమ్మ విగ్రహ ప్రతిష్ఠ, గంగదేవమ్మ పండగకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ప్రజల్లో ఐకమత్యం పెంపొందుతుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, కడియం పరమేశ్వర్, కన్నెబోయిన వెంకటభిక్షం, బయ్యం వెంకన్న, మంగదుడ్ల దశరథ, కన్నెబోయిన రాంమూర్తి, ఎలమకంటి సోమన్న, జాజుల వీరయ్య, సైదులు, పరశురాములు, ఈదుల రమేష్, గుద్దేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.


నాగారంబంగ్లాలోని గంగదేవమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

గంగదేవమ్మ ఆలయంలో ఎమ్మెల్యే మందుల సామేల్ పూజలు..

మండల పరిధిలోని నాగారంబంగ్లా గ్రామంలో జరుగుతున్న గంగదేవమ్మ మహోత్సవానికి సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యాదవులు కలికట్టుగా ఉండి గ్రామంలో గంగదేవమ్మ ఆలయం నిర్మించుకొని, విగ్రహ ప్రతిష్ఠ చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, కన్నెబోయిన వెంకటభిక్షం, బయ్యం వెంకన్న, పసుపులేటి వెంకట్‌రెడ్డి, మంగదుడ్ల దశరథ, కన్నెబోయిన రాంమూర్తి, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి మల్లేష్‌ను గెలిపించాలి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

తిరుమలగిరి : మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ విజయానికి కృషి చేయాలని తుంగతుర్తి మాజీ శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కుమార్ కోరారు. సోమవారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి, కె.సతీష్, రవీందర్, భాస్కర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్యామ మల్లేష్‌ను గెలిపించాలి

తుంగతుర్తి : ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. సోమవారం మండల పరిధిలోని సూర్యతండా, వెలుగుపల్లి, కేశవాపురం, కాశీతండా గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మే 3వ తేదీన తుంగతుర్తిలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్‌షో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో యాకునాయక్, ఎంపీటీసీ కవిత, మల్లేపాక రాములు, గుడిపాటి వీరయ్య, యాకుబ్, శ్రీరంగం, వెంకన్న, వెంకటనర్సు, వీరునాయక్, గోపి, సైదులు, మీరసాబ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నాగారం : మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు షేక్.హుస్సేన్ తండ్రి ఇమాంసాబ్, ఈటూరు గ్రామానికి చెందిన శీలా లక్ష్మిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సోమవారం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఫణిగిరి గ్రామ ఎంపీటీసీ జంపాల శోభ భర్త జంపాల రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్యగౌడ్, ఈదుల కిరణ్, కూరం వెంకన్న, నాగులమీరా, చంద్రమౌళి, యాదగిరి, మహేందర్, లాజర్, మురళి పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి ఓటమి తప్పదు

దురాజ్‌పల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి ఓటమి తప్పదని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వక్కవంతుల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని మాట్లాడారు. బీజేపీ గత పది సంవత్సరాల కాలంలో పేదల సంపదను పెట్టుబడుదారులకు కట్టబెట్టిందని తెలిపారు. బడా పెట్టుబడిదారులకు బ్యాంకుల్లో వేలకోట్ల రూపాయల అప్పులు రద్దు చేశారని అన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, అధ్యక్షుడు నవీన్, నాయకులు లక్ష్మయ్య, శంకర్, నర్సింహారావు, కిరణ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన


పర్సాయపల్లిలో ధాన్యం కాంటాలను పరిశీలిస్తున్న ఏపీఎం మల్లేష్

అర్వపల్లి : ధాన్యం కొనుగోళ్లను నిర్వాహకులు త్వరితగతిన పూర్తిచేయాలని ఏపీఎం వలిశెట్టి మల్లేష్ కోరారు. మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామంలో సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, ఎగుమతి ఎన్ని బస్తాలు అయిందన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘబంధం అధ్యక్షురాలు అండాలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీదే విజయం

తిరుమలగిరి : భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ విజయం సాధిస్తారని ఆ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వై.ధీన్‌దయాళ్, హన్మంతు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతనకల్ : భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం బూత్‌స్థాయి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడారు. దేశభద్రత, సమగ్రత కోసం ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అన్నారు. దేశానికి బీజేపీ ఆవశ్యకత అవసరమని ఓటర్లను చైతన్యపర్చాలని కోరారు. ఓటర్లు బీజేపీకి ఓటేసి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించడం కోసం బూత్‌స్థాయిలోని నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, బండపల్లి బుచ్చిరాములు, బత్తిని లింగయ్య, ఇమ్మారెడ్డి రాజీవ్‌రెడ్డి, మల్లయ్య, సురేందర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరిలో ప్రచారం చేస్తున్న నాయకులు


నూతనకల్‌లో..

విద్యాసాగర్‌రావుకు నివాళి

తుంగతుర్తి : సాగునీటి రంగ నిపుణుడు, అమరజీవి రామరాజు విద్యాసాగర్‌రావు వర్ధంతి వేడుకలను సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు చిత్రపటానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, తడకమళ్ల రవికుమార్, వెంకటేష్, వెంకన్న, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో విద్యాసాగర్‌రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరిలో పోలీసుల కార్డన్ సెర్చ్

- సరైన పత్రాలు లేని 18 బైక్‌లు, మూడు ఆటోలు స్వాధీనం


కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్న డీఎస్పీ రవి, పోలీసులు

తిరుమలగిరి : తిరుమలగిరి పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో సోమవారం రాత్రి డీఎస్పీ రవి ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఇంటింటికీ తిరిగి తనిఖీలు చేసి సరైన పత్రాలులేని 18బైక్‌లను, మూడు ఆటోలను, ఒక క్వాలిస్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని సీజ్‌చేశారు. అనంతరం డీఎస్పీ రవి మాట్లాడారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారి వివరాలను తెలియజేయాలని కోరారు. గుర్తు తెలియని వ్యక్తులు మీ ప్రాంతంలో సంచరిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్కిల్ సీఐ రఘువీర్ రెడ్డి, తిరుమలగిరి, అర్వపల్లి, నాగారం ఎస్ఐలు సత్యనారాయణ, యాకుబ్, వెంకట్‌రెడ్డి, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

కోదాడరూరల్ : మాలధారులకు అన్నదానం నిర్వహించడం ఎంతో పుణ్యకార్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మాలధారులకు దాతలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు రంజిత్, సీతారావమ్మ, సూర్యప్రకాష్, శోభరాణి, పూజారి కృష్ణ, అనంతచారి, వెంకటకృష్ణ, పుల్లయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

అర్వపల్లి : ఎండలు రోజురోజుకూ పెరిగిపోతున్నందున వన నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా నిర్వాహకులు సంరక్షించాలని ఉపాధి హామీ పథకం ఏపీఓ చిలుక ఉపేందర్ అన్నారు. మండల పరిధిలోని అడివెంల గ్రామంలో వన నర్సరీని సోమవారం ఆయన పరిశీలించారు. గ్రామ పంచాయతీకి 10 వేల చొప్పున మొక్కలను పెంచుతున్నట్లు చెప్పారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మొక్కలకు నీళ్లు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ చెరుకు గంగ, వన సేవకులు, తదితరులు పాల్గొన్నారు.